# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శుక్రవారం 09 జూన్ 2023


## నవ ధాన్యాల సాగులో భూసారం పెరుగుతుంది

### - ఉత్తమ మహిళా రైతు సూరం శ్రీదేవి



**రామాపురం, జూన్ 08ప్రభాతవార్త:**

మండలంలోని రాచపల్లి పంచాయతీ బాలిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతులకు నవధాన్యాల కిట్టును గురువారం పంపిణీ చేయడం జరిగిందని సూరం శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవధాన్యాల సాగు చేయడం వలన పశువులకు మేతగా ఇవ్వడం వల్ల పాలలో వెన్నశాతం పెరుగుతుంది. పాలకు అధికంగా రైతుకు ఎక్కువ ధర వస్తుంది. పశువులకు వేయగా మిగిలిపోయిన వేరు వ్యవస్థను భూమిలోల కలియదున్నడం వల్ల భూమిలో భూసారం పెరుగుతుంది. ఈ వరితో నవధాన్యాలను పచ్చరొట్ట ఎరువుగా భూమిలో సాగు చేసి 45 రోజులు తరువాత పూత దశలో కలియదున్నడం వల్ల భూమిలో భూసారం పెరిగి వరిమొక్కలకు కావలసిన పోషకాలు అందుతాయన్నారు. దీని వల్ల పంట రోగాలు తట్టుకొని తుఫానులు వచ్చిన కింద పడకుండా రైతుకు ఎక్కువ దిగుబడి వస్తుంది. వేరుశనగ పంటలో వేయడం వలన భూసారం పెరిగి పంటదిగుబడులు పెరుగుతాయి. ఈనవచున్యాల సాగుతో భూమిలో అధిక పోషకాలు, భూసారం సేంద్రీయకవునం పెంపొందికోవచ్చని ఆమె చెప్పడం జరిగింది. ఈ క్యాక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లె మెప్మాలో నకిలి డాక్యుమెంట్లతో

## రూ.1.45కోట్లుస్వాహ

**మదనపల్లెక్రైం, జూన్ 8 ప్రభాతవార్త:**

మదనపల్లె మెప్మాలో పొదుపు సంఘాల పేరుతో నకిలీ డాక్యమెంట్లు సృష్టించి రూ.1.45కోట్లు కాజేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె మెప్మాలో కొన్ని పొదుపుసంఘాల పేరుతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి బ్యాంకుఆఫ్ బరోడాలో ఒక కోటి 45లలు నగదను స్వాహచేశారని తెలిపారు. మెప్మా సిబ్బంది రవికుమార్, సిఓఆర్పిలు జ్యాతి, నాగరాణి, పద్మ, కార్యాలయ సిబ్బంది మంజుల మరికొంతమంది సభ్యులు 8 గ్రూపులు కలిపి నకిలీ డ్యామెంట్లు సృష్టించి 2022మార్చి నెలలో సుమారు రూ.1.45కోట్లు తీసుకొన్నారని బ్యాంకు మేనేజర్ అనీల్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీరందరూ బ్యాంకులో తీసుకొన్న డబ్బు రూ.1.45కోట్లు రూ.60,55742లు రకవరీ అయ్యిందని ఇంకా రూ.84,44228లు మిగిలి ఉందని ఈ మొత్తం రికవరి కావాలని బ్యాంకు మేనేజర్ అనీల్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అడుగడునా యువనేత నారా లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం

## తెలుగు తముళ్ళు నీరాజనాలు, ప్రజలు వినతుల వెల్లువ



**సిద్దవటం, జూన్ 8 ప్రభాతవార్త :**

యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాజంపేట నియోజకవర్గంలో హొరెత్తింధి. అడుగడుగునా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు యువనేత లోకేష్‌కు ఎదురేగి బ్రహ్మరథం పట్టారు. 120వరోజు యువగళం పాదయాత్ర కడప రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద నుంచి ప్రారంభమైన చలమారెడ్డిపల్లి మీదుగా టక్కోలు వద్ద రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. టిడిపి ఇంఛార్జ్ చెంగల రాయుడు, గంటా నరహరి, నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో యువనేతకు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులతో నీరాజనాలు పడుతూ తమ గ్రామాల్లోకి ఆహ్వానించారు. పార్టీ అభిమానులు యువనేతకు ఘనస్వాగతం పలికారు. టక్కోలులో గ్రామస్తులు, రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. తర్వాత పెన్నా క్రాస్, మాచుపల్లి మీదుగా చంటిగారిపల్లి శివారు విడిది కేంద్రానికి చేరుకున్నారు. కడపలోని విడిది కేంద్రంలో న్యాయవాదులు, పాస్టర్లు, పులివెందుల పార్టీ కార్యకర్తలతో సమావేశమై వారి సాధక బాధలు తెలుసుకున్నారు. 120వరోజు యువనేత లోకేష్ 12.1 కి.మీ. నడక సాగించారు. జగన్ ఒక ఉగ్రవాది, అన్ని వ్యవస్థల్ని నాశనం చేసాడు, ప్రజా వేదిక కూల్చి పరిపాలన ప్రారంభించాడు. జగన్ పాలనలో న్యాయవాదులు కూడా బాధితులేనని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కడప రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద న్యాయవాదులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ జగన్ న్యాయవాదులపై దాడులు చేయించాడు. న్యాయవాదులకు అనేక హామీలు ఇచ్చిన జగన్ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. రాజకీయ లబ్ది కోసమే జగన్ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాడు. మూడు రాజధానుల పేరుతో మోసం చేయడం తప్ప ఒక్క ఇటుక పెట్టలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. నేషనల్ లా కాలేజ్ కర్నూలులో ఏర్పాటు చెయ్యాలి అని టిడిపి అనుకుంటే దానిని జగన్ వేరే ప్రాంతానికి తరలించాడు. కోర్టుల్లో ఎంత దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయో నేను విశాఖలో స్వయంగా చూసాను. కనీసం కూర్చోడానికి కుర్చీలు, బాత్ రూంలు కూడా లేవు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయ శాఖకు అధిక నిధులు కేటాయించి నూతన భవనాలు, మౌలిక వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. మొదటి మూడు ఏళ్ల లోనే కొత్త భవనాలు ఏర్పాటు చేస్తాం. సరైన మౌలిక వసతులు, సదుపాయాలు లేకపోవడంతో కేసులు కూడా ఆలస్యం అవుతున్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిస్థితులు మెరుగుపరుస్తాం. న్యాయవాదులు చనిపోతే వారి కుటుంబానికి 10 లక్షలు ఆర్ధిక సాయం అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన హెల్త్ కార్డులు అందిస్తాం. నాణ్యమైన ఇళ్లు కట్టించి న్యాయవాదులకు ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదులపై ప్రొఫెషనల్ ట్యాక్స్ భారం పడకుండా చేస్తాం. టిడిపి లీగల్ సెల్‌ని బలోపేతం చేస్తున్నాం. ఇప్పుడు కష్టపడిన వారికి ఖచ్చితంగా పదవులు ఇస్తాం. నామినేటెడ్ పదవులు కూడా న్యాయవాదులకి ఇస్తాం. చట్టాన్ని అతిక్రమించి న్యాయవాదుల పై కేసులు పెట్టిన అధికారుల పై జ్యుడిషియల్ ఎంక్వైరీ వేసి చర్యలు తీసుకుంటాం. న్యాయవాదలతో నిర్వహించిన సమావేశంలో పలువురు లాయర్లు తమ సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. జగన్ పాలనలో న్యాయవాదులపై అక్రమ కేసులు, దాడులు చేస్తున్నారు. మాకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలి. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేదు. హెల్త్ కార్డులు ఇవ్వాలి. న్యాయవాదులు చనిపోతే ఇతర రాష్ట్రాల్లో 10 లక్షలు ఆర్ధిక సహాయం అందిస్తున్నారు. ఏపిలో మాత్రం 4 లక్షలు ఆర్ధిక సాయం అందుతుంది. హౌస్ సైట్స్ ఇవ్వాలి. సరైన కోర్టు భవనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం. కనీసం కారు పార్క్ చేసుకునే అవకాశం కూడా కోర్టు వద్ద సదుపాయం లేదు. హై కోర్టు ను కర్నూలు కి తరలిస్తామని చెప్పి జగన్ ప్రభుత్వం మోసం చేసింది. మీరు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే హైకోర్టు బెంచ్ త్వరగా ఏర్పాటు చెయ్యాలి. కడపలో స్పెషల్ కోర్టులు రాలేదు. ఎసిబి, లోకాయుక్త లాంటి అన్ని స్పెషల్ కోర్టులు ఇతర జిల్లాల్లో ఉన్నాయి. మాకు స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయాలి. జూనియర్ న్యాయ వాదులకు ఆర్ధిక సాయం అందించింది మొదట టిడిపినే. కానీ ఇప్పుడు అర్హులకు జగన్ ప్రభుత్వం ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులు అందరికి సాయం అందించాలి. ప్రొఫెషనల్ ట్యాక్స్ నుండి మమ్మలని మినహాయించాలి. సిద్ధవటం కోర్టు భవనం నిర్మాణం పెండింగ్ లో ఉంది. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చెయ్యాలి. జగన్ ప్రభుత్వం లో న్యాయవాదులకు ఎటువంటి సంక్షేమం అందడం లేదు. లైబ్రరీ, పుస్తకాలు లేక ఇబ్బంది పడుతున్నాం. లాయర్ల పైనే పోలీసులు అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. న్యాయవాదులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు.టిడిపి అధికారంలోకి వచ్చాక జరుసలేం యాత్ర కు సబ్సిడీ పెంచుతాం. హెల్త్ కార్డులు, చనిపోతే 10 లక్షల ఆర్ధిక సాయం కుటుంబానికి అందిస్తాం. ఇండిపెండెంట్ చర్చి పాస్టర్ల కు గౌరవ వేతనం పక్కాగా అందిస్తాం. మంగళగిరి లో క్రిస్మస్ అప్పుడు పాస్టర్ల కు గౌరవంగా బట్టలు పెడుతున్నా. పాస్టర్లు పెళ్లిళ్లు చేసే విధంగా పర్మినెంట్ లైసెన్స్ ఇస్తాం. రాజంపేట నియోజకవర్గం టక్కోలు, కడపాయపల్లి, లింగపల్లి రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామాలు తరచూ పెన్నానది ముంపుకు గురవుతున్నాయి. 1986లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాతి రక్షణగోడ నిర్మించారు. కాలక్రమంలో వరద తీవ్రతకు ఈ గోడ దెబ్బతిని కొట్టుకుపోయింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ సమస్యను పట్టించుకోలేదు. మా గ్రామాల పరిధిలో వేల ఎకరాల భూములు వరదల సమయంలో మునుగుతున్నాయి. 1998లో మా గ్రామాలు వారం రోజులు జలదిగ్బంధంలో ఉన్నాయి. మనుషులు, పశువులు, పంటలు కొట్టుకుపోయి తీవ్ర నష్టం సంభవించింది. మీరు అధికారంలోకి వచ్చాక పెన్నానదికి రక్షణ గోడ నిర్మించాలని కోరుతున్నాం.టిడిపి అధికారంలోకి వచ్చాక సిద్దవటం మండల ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మాచుపల్లి-ఖాదర్ బంగ్లా నడుమ బ్రిడ్జి నిర్మించి ఈ ప్రాంత ప్రజలకష్టాలు తీరుస్తాం. కడపజిల్లాలో దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీని గెలిపించండి అని నారా లోకేష్ పిలుపునిచ్చారు.







## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత..!

### మధ్య తరగతి తల్లిదండ్రులకు స్కూళ్ల భయం ..!!



**రాయచోటి, జూన్ 08 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లాలో ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత తో మధ్యతరగతి తల్లిదండ్రులకు స్కూళ్ల భయం మొదలైంది ఈనెల 12వ తేదీ పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి కేవలం నాలుగు రోజులు గడువు ఉండడంతో అందుకు అనుగుణంగా పిల్లల తల్లిదండ్రులు చదువుల కోసం ఇంటి బడ్జెట్ ను తయారు చేస్తున్నారు. ఖర్చు భారంగా మారిన, పిల్లల భవిష్యత్తు కోసం వ్యయం చేయక తప్పదని భావించి ఖర్చులకు వెనకాడడం లేదు సామాన్య మధ్యతరగతి వారు ప్రైవేటు ఉద్యోగులు ఇందుకోసం కొన్ని నెలల నుంచే తమ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు ఇతర పనుల కోసం డబ్బులను ఖర్చు చేయకుండా వాయిదా వేసుకుంటున్నారు ఫీజులు పుస్తకాలు యూనిఫామ్ బుక్కులు లంచ్ బాక్సులు వంటి ఖర్చులకు అప్పుల కోసం పరిగెత్తే పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 12న పాఠశాలలు తెరుసుకోనున్నాయి. ఇప్పటికే పుస్తకాలు అందుబాటులోకి రావడం జిల్లాలోని మండలాలకు సైతం తరలించారు ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రైవేట్ దుకాణాల్లో పుస్తకాల అమ్మకాలు మొదలుపెట్టారు ఈసారి పుస్తకాల ధరలు 40% పెరిగాయి, అలాగే నోట్ బుక్ పై ఆరు నుంచి పది రూపాయలు పెరిగింది మరోవైపు స్కూల్ ఫీజుల మాట వింటేనే తల్లిదండ్రులు భయపడిపోతున్నారు దీంతో ఖర్చులు ఫీజులు మోయలేని భారంగా మారుతుంది ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ లేకపోవడంతో వివిధ రకాల ఫీజుల పేరుతో వసూలు చేస్తూ మానసిక శోభకు గురి చేస్తున్నారు.

**యూనిఫాం ఇతర ఖర్చుల భారం..**

పాఠశాలలు తెరుసుకోవడంతోనే ఫీజులు చెల్లించడం ఒక భారం అయితే ఇతర ఖర్చులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పిల్లలను పాఠశాలలకు పంపించడానికి యూనిఫామ్ ఇతర సామాగ్రి కొనుగోలు కష్టంగా మారుతుంది. పుస్తకాలు డ్రెస్సులు షూ సాధారణ దుస్తులు ఖర్చు ఫీజు ఇలా అనేక విషయాలపై తల్లిదండ్రులు లెక్కలు వేసుకుంటారు. కొన్ని పాఠశాలల్లో బయట నోట్ పుస్తకాలు పాఠ్యపుస్తకాలు కొనుగోలు ఒప్పుకోరు పాఠ్యపుస్తకాలు బ్యాడ్జీలు పాఠశాలల్లోనే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది, యాజమాన్యాలు నిర్ణయించిన రేటుకు తీసుకోవడానికి కూడా పిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు ప్రతి ఇంటిలో ఎల్‌కేజీ నుంచి పదవ తరగతి ఇంటర్మీడియట్ వరకు టర్మ్ ఫీజులు బస్సు రవాణా తో పాటు ఇతర ఖర్చులు కలిపితే 15000 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుంది అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ పాఠశాలలు రావడంతో పిల్లల చదువుల కోసం మధ్యతరగతి కుటుంబాల కూడా కార్పొరేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించడానికి మొగ్గు చూపుతున్నారు ఇంజనీరింగ్ చదవాలంటే కళాశాలల్లో ఫీజు రియంబర్స్మెంట్ మినహాయించిన కకళాశాలల్లో ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. మరోవైపు హాస్టల్ ఫీజులు అదన భారం ఉంటాయి ప్రైవేటు పాఠశాలల్లో స్కూలు ఫీజులు వేల రూపాయలు ఉన్నాయి. దీనికి తోడు వీవెంట్స్ పేరుతో అదనపు ఫీజులు కూడా ఉన్నాయి పుస్తకాలతో పాటు బ్యాగులు టిఫిన్ బాక్స్ ల రేట్లు మండిపోతున్నాయి. ప్రభుత్వ చట్టాలు ఎన్ని వచ్చినా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం లేదు విద్యాశాఖ పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. 2006 లోనే పుస్తకాల బరువు మోత తగ్గించాలని చిల్డ్రన్స్ స్కూల్ బ్యాగ్ యాక్ట్ వచ్చిన కనీసం పట్టించుకునే వారే లేరు. విద్యార్థుల శరీర బరువులో పుస్తకాల భారం 10% మించకూడదని నిబంధనలు ఉన్న 20 నుంచి 30 శాతం బరువు పిల్లలు మోస్తున్నారు.

## ఆర్టీసి బస్టాండ్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జోన్ డైరెక్టర్





ఆర్టీసి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జోన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు. బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్టీసి జోన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు.

**బద్వేలు అర్బన్, జూన్ 08 ప్రభాతవార్త :**

బద్వేలు ఆర్టీసి బస్టాండ్‌ను గురువారం ఏపిఎస్ ఆర్టీసి జిల్లా జోన్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నెల 7వ తారీఖున ఏపిఎస్ ఆర్టీసి కడప జిల్లా జోన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.వెంకటేశ్వరరావు బద్వేలు ఆర్టీసి బస్టాండ్, డిపో గ్యారేజీతో పాటు బస్టాండ్ ప్రాంగణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను డిపో మేనేజర్ శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసి బస్టాండ్ బస్ స్టేషన్ నందు ప్రయాణికులకు వసతులు కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కార్గోలో పార్శిల్ యూనిట్‌ను తనిఖీ చేసి ప్రయాణికులకు కార్గో పార్శిల్ ద్వారా మెరుగైన సేవలందించే విధంగా కృషి చేయాలన్నారు. అలాగే బస్టాండ్ ప్రాంగణంలో స్లాబ్ పెచ్చు లూడుతున్న ప్రాంతాన్ని పరిశీలించి బస్టాండ్ ప్రాంగణంలో పెచ్చులూడిన ప్రాంతంలో వెంటనే మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టి ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. అనంతరం డిపో గ్యారేజ మెకానికల్స్, కార్మికులను సమావేశపరిచి బస్సులకు సంబంధించిన స్పేర్‌పార్ట్స్ అందుబాటులో ఉన్నాయా? లేవా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెకానిక్, సిబ్బంది సమస్యలను వారు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆఫీసు నందు ట్రాఫిక్ ఇన్‌ఛార్జ్ మరియు డిపో మేనేజర్‌ను సమావేశపరిచి డిపో ట్రాఫిక్ నిర్వహణ రికార్డును పరిశీలించి ఆదాయం పెంపునకు సూచనలు ఇచ్చారు. డిపో అభివృద్ధి కొరకు ప్రతి నెలా కార్మికులను సమావేశపరిచి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని వారు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జోన్ (ఏటిఎం ఓ,సి) కె.హరి, పలువురు గ్యారేజ్ సిబ్బంది, ఆర్టీసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటనలో రమేష్‌కుమార్‌రెడ్డి



**రాయచోటి, జూన్ 08ప్రభాతవార్త:**

రాయచోటి నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి గురువారం సుడిగాలి పర్యటన చేశారు. కార్యకర్తల పిలుపుమేరకు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. కొర్లకుంట పంచాయతీ నాయినివారిపల్లెలో మహేశ్వర్‌రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాయచోటి పట్టణం రాజీవ్ స్వగృహంలో కాలనీలో గోటూరు శ్రీనివాసులు, నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూరిరాజుగారిపల్లె పంచాయతీ గురవయ్యగారిపల్లి చెందిన కుర్నూతల గురుమూర్తి నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. మద్దిరేవుల పంచాయతీ ఈడిగపల్లెకు చెందిన తుమ్మల గంగయ్య తల్లి ఇటీవల మరణించడంతో గంగయ్య కుటుంబాన్ని పరామర్శించారు. గాలివీడు మండలం నూలివీడు పంచాయతీకి చెందిన టోపీవలి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసి రమేష్‌కుమార్‌రెడ్డి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమేష్‌కుమార్‌రెడ్డి వెంట లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాలాడి ప్రభాకర్‌రెడ్డి, సిద్దక వెంకటరామిరెడ్డి, వాసుదేవుడు, డీలర్ సుబ్బయ్య, సుధీర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భర్తను హత్యచేసిన కేసులో భార్య అరెస్ట్



మమత అరెస్ట్ చూపుతున్న డిఎస్పీ, సిఐలు

**మదనపల్లెక్రైం, జూన్ 8 ప్రభాతవార్త :**

మాజీ సైనికుడైన భర్తను పెట్రోల్‌పోసి నిప్పటించి హత్య చేసిన భార్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ కేశప్ప, తాలుకా సిఐ శివాంజనేయులు తెలిపారు. డిఎస్పీ, సిఐల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కురబలకోట మండలం తెట్టు పంచాయితీ పూజారివారిపల్లికి చెందిన మమత (35) 18 సంవత్సరాల క్రితం అదేవూరికి చెందిన మాజీ సైనికుడు శ్రీధర్‌ను వివాహం చేసుకుంది. ఈ దంపతులకు లక్కి, దీపక్‌లు వున్నారు. రెండు సంవత్సరాల క్రితం శ్రీధర్ ఆర్మీ నుంచి రిటైర్డు అయ్యాడు. రిటైర్ట్ అయిన సమయంలో అతనికి కొంత నగదు రావటం జరిగింది. ఆ నగదు, నెలనెల వచ్చే పెన్షన్ కోసం మమత తరచూ ఘర్షణ పడేది. 10 రోజుల క్రితం మమత భర్తను వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది. 6వ తేది రాత్రి శ్రీధర్ ఇంట్లో నిద్రిస్తుండగా అతనిపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టి పారిపోయింది. శ్రీధర్ గట్టిగా కేకలు వేయటంతో అతని కుటుంబసభ్యులు మంటలను అర్పి మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా వుండటంతో వైద్యులు బెంగళూరుకు రెఫర్ చేయగా, మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిఐ శివాంజనేయులు గురువారం రిషివ్యాలీ క్రాస్ వద్ద వున్న మమతను అదుపులోకి తీసుకున్నారు. అమెను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డిఎస్పీ, సిఐలు తెలిపారు.


జై వీరబ్రహ్మేంద్ర జై! గోవిందమాంబ జై!

## శాశ్వత నిత్య అన్నదాన పథకము

దానములలోకెల్ల గొప్పది అన్నదానము

జగద్గుర శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి సజీవ సమాధి ప్రాంగణంలో మఠాధిపతుల పర్యవేక్షణలో తేది. 01.01.2001 నుండి ప్రారంభమై నిత్య అన్నదానము నిర్విరామముగా జరుగుచున్నది. దాతలు విరివిగా విరాళములు పంపి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వార కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

దాతలు రూ. 2,116-00పైన ఇచ్చు విరాళములను బ్యాంక్‌లో భద్రపరచి, వచ్చు వడ్డీతో అన్నదానము జరుపబడును. అన్నదాతలు విరాళములు యస్.బి.ఐ./ఆంధ్రాబ్యాంక్/ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, బ్రహ్మంగారిమఠం మీద డి.డి.ల/ ఆన్‌లైన్ రూపంలో పంపవచ్చును. దాతలు ధాన్య వస్తువుల రూపముగా సమర్పించదలచిన మఠము కార్యాలయము నందు సమర్పించగలరని మనవి చేయుచున్నాము.

గమనిక : జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారి సజీవ సమాధి ప్రాంగణములో అన్నదానము పథకమునకు ఎటువంటి వ్యక్తులను/ ఏజెంట్లను గాని, ట్రస్టులు గాని నిర్ణయించలేదు. మీ విరాళము ఈ క్రింది చిరునామాకు పంపి అచ్చు రశీదు పొందగలరని కోరుచున్నాము.

SBI A/C No: 30830570574, IFSC Code: SBIN0012672 Brahmamgarimattam
APGB A/C No: 19129009930, IFSC Code: APGB0002033 Brahmamgarimattam
UNION BANK A/C No: 28611010000 4146, IFSC Code: UBIN0828611 (Somireddypalli) Brahmamgarimattam

సి.శంకర్‌బాలాజీ
ఫిట్‌పర్సన్/ సహాయ కమీషనరు, కడప.
జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మఠం,
కందిమల్లాయపల్లె - 516503, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్.


## 12న విద్యాకానుక పంపిణీకి సిద్ధమవ్వాలి ..!

### జిల్లాలో 17న ఆణిముత్యాలు, 28న జగనన్న అమ్మఒడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా॥ జవహర్ రెడ్డి




**కడప, జూన్ 8 ప్రభాతవార్త :**

ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభం నాడే.. "జగనన్న విద్యా కనుక" కిట్లను విద్యార్థులకు అందించేందుకు అన్ని చర్యలను చేపట్టాలని కలెక్టర్ విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి.. జగనన్నకు చెబుదాం, హెల్త్, స్కూల్ ఎడ్యుకేషన్, ప్రభుత్వ పథకాల అమలు, స్పందన గ్రీవెన్స్ తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి కలెక్టర్ విజయ్ రామరాజు తోపాటు జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ గంగాధర గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా విద్య, వైద్యం, జగనన్నకు చెబుదాం కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులను సత్వర పరిష్కారం మొదలైన అంశాలతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరగాలన్నారు. ఇంకా వివిధ ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చీఫ్ సెక్రటరీ జిల్లాల కలెక్టర్ లు, జెసిలు, జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రధానంగా ఈ నెల 12న పాఠశాలల పునః ప్రారంభం నాడే విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేయాలన్నారు. అందుకు సంబందించి విద్యా శాఖ అధికారులు సర్వం సిద్ధం చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ఈ నెల 17న జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా 10వ తరగతి, ఇంటర్ సెకెండ్ ఇయర్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహిస్తూ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే ఈ నెల 28న చేపట్టే.. జగనన్న అమ్మఒడి పథకం లబ్దిదారుల జాబితాను ఈ నెల 15 నాటికి పూర్తిచేసి.. ఏవైనా అభ్యంతరాలను స్వీకరించి.. పరిశీలించాలన్నారు.

## కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

### ఏఐటియుసి నాయకులు డిమాండ్

**మదనపల్లె, జూన్ 8 ప్రభాతవార్త :**

ఏపిలో వివిధ ప్రభుత్వ కార్యాలయ ల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు దాదాపు మూడులక్షల మంది ఉన్నారని వీరిందరిని రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి సహాయ కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వీరిందరిని రెగ్యులర్ చేయాలని గుర్తు చేశారు. 2014కు ముందు ఐదేళ్ళ సర్వీసు కలిగిన వారిని మాత్రమే రెగ్యులర్ చేస్తామనడం దారుణమన్నారు. నిబంధనల ప్రకారంచేస్తే కేవలం వందలసంఖ్యలో మాత్రమే రెగ్యులర్ అవుతారన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్లుగా ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులైజేషన్ కోసం పోరాటాకలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## అన్నమయ్య డ్యామ్‌నిర్మాణ పనులు పూర్తి చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

**మదనపల్లె, జూన్ 8 ప్రభాతవార్త :**



గత రెండేళ్ళ క్రితం కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య డ్యామ్ తెగిపోతే తిరిగి నిర్మాణ పనులు చేపడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంచూపుతోందని సిపిఎంజిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. గురువారం తెగిపోయిన అన్నమయ్య డ్యాంతో పాటు వరదలతో ముంపు గ్రామాలను సిపిఎం ఆధ్వర్యంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వరదల నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ఇళ్ళు కోల్పోయిన వారికి ఇండ్లు నిర్మాణలు చేపట్టి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేసియా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రూ.లక్ష మాత్రమే ఇచ్చిందన్నారు. అంతేకాకుండా నిర్మాణ పనుల్లో పాల్గొన్న కూలీలకు డబ్బులు ఇవ్వకుండా కాంట్రాక్టర్ వేధిస్తున్నట్లు కూలీలు పేర్కొన్నారన్నారు. ఎగువ మందపల్లికి రక్షణగోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. డ్యాం తెగిన ఏడాదిలో నిర్మిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మూడేళ్ళు అవుతున్నా డ్యాం పనులు ప్రారంభం కాలేదన్నారు. డ్యామ్ పనులు పూర్తి అయ్యేవరకు ముంపు బాధితులకు న్యాయం జరిగేలా ప్రజల్ని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామాంజులు, రవికుమార్, నాయకులు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్ర పోస్టర్ల ఆవిష్కరణలో రాందాస్

**మదనపల్లె, జూన్ 8 ప్రభాతవార్త :**



వైసిపి విముక్తా ఆంధ్రప్రదేశ్ పవన్ కళ్యాణ్ లక్ష్యమని జనసేన పార్టీ రాయల సీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి అన్నారు. ఈనెల 14నుంచి ప్రారంభమయ్యే పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న మంగళగిరిలోని కార్యాలయంలో పూజలు చేసి 14న ఉభయగోదావరి ఉమ్మడి జిల్లాలో సత్యదేవుని సమక్షంలో ఆశీస్సులు తీసుకొంటారన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాన్ రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో తిరగనున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సమర శంఖాన్ని పూరించబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్‌రాయల్, ఐటి విభాగ నాయకులు జగదీష్, మదనపల్లె రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, కుమార్, జనార్ధన్, హరి క్రిష్ణ, రెడ్డప్ప, నవాజ్, శేఖర్, శంకర్, అక్షయ్, సాయి పాల్గొన్నారు.

## వైభవంగా సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**మదనపల్లెక్రైం, జూన్ 8 ప్రభాతవార్త :**



మదనపల్లె రూరల్ అంకిశెట్టిపల్లె పంచాయితీలోని గాంధీపురంలో శ్రీసీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి వార్ల విగ్రహప్రతిష్ట గురువారం ఉదయం బైశంగా నిర్వహించారు. అర్చకులు మంత్రోచ్చారణలతో భజనబృందాల స్వామి వారిని ఊరేగించి ఉదయాన్నే ప్రతిష్టించారు. ఈ సందర్భంగా సమరసత సేవా పౌండేషన్‌లో జోనల్ కన్వీనర్ రెడ్డప్పరావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు ఆర్థికసాయంతో గాంధీపురం శ్రీరామలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణం చేశారన్నారు. అంతరిచిపోతున్న సంస్కృతి సాంప్రదా యాలను కాపాడేందుకు ఇలాంటి ఆలయాలు ఎంతగానో ఉపయోగ పడుతా యన్నారు. ఈ సందర్భంగా కమిటిసభ్యులను ఆయన అభినందించారు. విగ్రహ ప్రతిష్టఅనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రంలో సర్పంచ్ శరత్‌రెడ్డి, ఉపసర్పంచ్ రమణ, సమయత సేవాపౌండేషన్ సభ్యులు శ్రీధర్‌రాజు, వేణు, భానుప్రకాష్, జయంతి, రమ ణమ్మ, వెంకటేష్, శ్రీనివాసులు, పార్థసారధి, లలిత, సోమశేఖర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు తిరుపతయ్య, కేశవయ్య, జనార్ధన్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## కురబలకోట గ్రంధాలయంలో బహుమతులు ప్రదానం

**కురబలకోట, జూన్ 8 ప్రభాతవార్త :**



కురబలకోటలోని స్థానిక గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులను జిల్లా గ్రంధాలయ సంస్థచైర్మెన్ మధుబాల సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణా తరగతుల నిర్వహణ గురించి పిల్లతో కొద్దిసేపు ముచ్చటించారు. ఇటీవల జరిగిన ఎలక్ట్యూషన్, డాన్స్ కాంపిటేషన్‌లపై తర్ఫీదు పొంది గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 11న వేసవి శిక్షణా ముగింపు కార్యక్రమానికి ఎంపిపి దస్తగిరి, జడ్పిటిసి బైసాని జ్యోతి, చంద్రారెడ్డి, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, సర్పంచ్ సుజాతమ్మ, ఉపసర్పంచ్ రాజ శేఖర్ పాల్గొని సుమారు 40మంది విద్యార్థులకు బహుమతులు అందజేయ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి, వాలంటీర్లు ఎస్.నాగ మణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బిల్లులపై రాంప్రసాద్‌రెడ్డి ఆరా

**చింతకొమ్మదిన్నె జూన్ 8, ప్రభాతవార్త**



చింతకొమ్మదిన్నె మండలం చెర్లోపల్లి హౌసింగ్ కాలనీలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద పేద ప్రజలకు వచ్చినటువంటి గృహాల కు లబ్దిదారులకు హౌసింగ్ రుణం క్రింద ఇచ్చినటువంటి రుణం సక్రమంగా అందుతున్నాయో లేదో అని ఎంక్వయిరీ కి వచ్చినటువంటి కమలాపురం నియోజకవర్గం కన్వీనర్ రాంప్రసాద్ రెడ్డి చింతకొమ్మదినం మండలం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి సుబ్బారెడ్డి గణేష్ భాస్కర్ బిల్లులు సక్రమంగా పడుతున్నాయా లేదా అని లబ్దిదారులతో కలిసి మాట్లాడడం జరిగినది. చింతకొమ్మదిన్నె మండల హౌసింగ్ ఏఈని కలిసి పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరు చేయాలని కోరారు.

## ఈశ్వర్‌రెడ్డినగర్‌లో రూ.40లక్షలతో సిసిరోడ్లకు భూమి పూజ

**ప్రొద్దుటూరు జూన్ 8, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండలంలోని సోములవారిపల్లె పంచాయితీ పరిధి ఈశ్వర్ రెడ్డినగర్‌లో 40 లక్షల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్ల నిర్మా ణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు మండలాధ్యక్షులు సాయినబోయిన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ సోములవారిపల్లె పంచాయతీ పరిధిలో ఇప్పటికే 90% సిమెంట్ రోడ్లు పూర్తి చేశామని తెలిపారు ప్రస్తుతము ఈశ్వరరెడ్డి నగర్ లోని అక్క దేవతల గుడి సమీపంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి 15వ ఆర్థిక ప్రణాళిక క్రింద 20 లక్షలు సాధారణ నిధుల కింద 20 లక్షలతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ గావించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే రాచమల్లు సహకారంతో మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సోములవారిపల్లె సర్పంచ్ మోపురి ప్రశాంతి, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, స్థానిక ఎంపీటీసీలు గోటూరు బాలగురమ్మ, లక్ష్మీదేవి, మా భాష, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, వైసిపి ప్రొద్దుటూరు మండల వైసిపి కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి, రాజుపాలెం మండల వైసిపి కన్వీనర్ తొండలదిన్నె రాజారెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు గోటూరు వెంకటేష్ పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్

**సుండుపల్లి జూన్ 8, ప్రభాతవార్త**



సుండుపల్లి మండల తాసి ల్దార్ గా జి.రవి బాధ్యతలు చేపట్టా రు ఇక్కడ పనిచేస్తున్న మహబూబ్ చాంద్ మదనపల్లికి బదిలీ కావడంతో ఆ స్థానం లో పీలేరులో పనిచేస్తున్న రవి సుండు పల్లెకు బదిలీ గురువారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రజలకు అవసరమైన రెవెన్యూ రికార్డులతో పాటు వారికి ఎల్లవేళలా అందుబాటు లో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అలాగే ఆర్ఐగా పని చేస్తున్న ఫణి కృష్ణ రాజంపేటకు బదిలీ కాగా రాజం పేటలో పనిచేస్తున్న డి యస్ చంద్ర మౌళి కిరణ్ సుండుపల్లెకు బదిలీ అయ్యి గురువారం బాధ్యతలు చేపట్టారు.

## కేంద్ర గ్రంథాలయం వీసీ ఆకస్మిక తనిఖీ

**వైవీయూ జూన్8, ప్రభాతవార్త**



యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయాన్ని విశ్వవిద్యాలయ వైస్ చాన్సిలర్ ఆచార్య చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ రెడ్డితో కలిసి కేంద్ర గ్రంథాలయా నికి వచ్చారు. గ్రంథ పాలకులు, సిబ్బంది సమయపాలనను పరిశీలించారు. సిబ్బంది ఒకరు నిర్ణీత సమయానికి కాకపోవడానికి గమనించి కారణాలు ఆరా తీశారు. విద్యార్థులు, అధ్యాపకులు ఎంత మేరకు గ్రంథాలయాన్ని ఉపయోగిం చుకుంటున్నారనే విషయాన్ని గమనించారు. డిజిటల్ లైబ్రరీలో సాఫ్ట్వేర్లు పనిచేయడాన్ని చూశారు. గ్రంథాలయ స్టాక్ రిజిస్టర్ ను ప్రత్యక్షంగా చూశాక సిబ్బందితోపాటు హెడ్‌తో సంతకం చేయించాలని గ్రేడ్ వన్ లైబ్రరీ అసిస్టెంట్ బి. ప్రసాద్‌రావు, ఆర్. విజయ్ కుమార్ ఆదేశాలిచ్చారు. విద్యార్థులకు అవసర మైన ప్రతి పుస్తకం లైబ్రరీలో ఉండేలా చూస్తామన్నారు. సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## వైయస్ఆర్ ఎఎఫ్ఏయూ నిర్మాణ పనుల్లో కదలిక

**వైవీయూ జూన్ 8, ప్రభాతవార్త**



ఏఎఫ్ఏయూ: కడప నగరం లోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ఆర్ట్స్ విశ్వవిద్యాలయం నూతన భవన నిర్మాణాలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విశ్వ విద్యాలయం కోసం యోగివేమన విశ్వ విద్యాలయం అనుకుని 110.36 ఎకరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బానోతు ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్ రెడ్డిలు రెవిన్యూ అధికారులను కలిసి కేటాయించిన భూములకు హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో పెండ్లిమర్రి రెవి న్యూ అధికా రులు విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమికి సంబంధించిన హద్దులను చూపడంతో విశ్వవిద్యాలయం సిబ్బంది హద్దుల వెంబడి జెండాలను పాతారు.

## పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

**రాజంపేట అర్బన్, జూన్ 8 ప్రభాతతవార్త**



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 14 నుంచి చేపట్టనున్న వారాహి యాత్ర వాల్ పోస్టర్‌లను నియోజకవర్గ పార్టీ నేత అతికారి దినేష్ గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. జగన్ సర్కార్ అవినీతి అక్రమాలను ఎండగట్టేందుకు అన్నవరంలో సత్యదేవుని పూజలు నిర్వహించి జనసేనాని పవన్‌కళ్యాణ్ చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జనసైనికులు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో వైకాపా అవినీతి అక్రమాలను తెలుసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిరాణి, రూపా, కత్తి సుబ్బరాయుడు, పోలిశెట్టి శ్రీనివాసులు, గుగ్గిళ్ల నాగార్జున, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంశాలపై పరిశోధనలు సాగాలి

**కమలాపురం, జూన్ 8, ప్రభాతవార్త:**

సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాల తెలుగు మరియు ఆంగ్ల శాఖల ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాల కార్యశాల నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గురువారం ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైవీయూ ఆచార్య టి.రామప్రసాద్‌రెడ్డి, ప్రొద్దుటూరు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు టి.శశికాంత్‌రెడ్డి పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పరిశోధన, పరిశీలనగా పద్ధతులను గురించి నేటి తరం పరిశోధకులు అవలంబించాల్సిన పరిశోధన పద్ధతులను గురించి, పాటించాల్సిన విధి విధానాలను గురించి పరిశోధనలు సాగాలన్నారు. కేవలం సిద్ధాంత గ్రంథాలను కృత్రిమంగా కాకుండా శాస్త్రీయ కోణంలో ఆలోచించి తీసుకున్న అంశాన్ని అనుసరించి ఆ అంశంలో ఉన్న సమస్యలు, వాస్తవికతను పరిష్కార నేపథ్యంగా సిద్ధాంత వ్యాసం సాగాలని నేటి తరానికి సూచించారు. అలాగే ప్రొద్దుటూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆంగ్ల అధ్యాపకుడు డా.టి.శశికాంత్‌రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన వ్యాసాలను సమాజానికి అందించాల్సిన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### కమిషనర్ వై. రంగస్వామి

**మైదుకూరు జూన్8, ప్రభాతవార్త**

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో గల మొత్తం 7 వాలంటీర్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని వాటికి సంబంధించి ఈనెల 9వ తారీఖు లోపల ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవలసినదిగా మైదుకూరు మునిసిపల్ కమీషనర్ వై. రంగస్వామి తెలిపారు."

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రొద్దుటూరు జూన్ 8, ప్రభాతవార్త**



ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రొద్దుటూరు పట్టణ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు. గురువారం పెన్నా నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులుగా బి రామయ్య కార్యదర్శిగా మధు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నిర్మల, ఉపాధ్యక్షులుగా వెంకటలక్షుమ్మ, నారాయణమ్మ, నాగరాజు, గురుమూర్తి, ఉప ప్రధాన కార్యదర్శిగా రవి ప్రసాద్, కార్యదర్శులుగా రూబెన్స్, సురేష్, ప్రమీలరాణీ, నారాయణమ్మ, కోశాధికారిగా బోదనం చిన్న ఓబులేసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ప్రజా ఆరోగ్య బాధ్యతలను మున్సిపల్ కార్మికుల పాత్ర అత్యంత కీలకమైనదని తెలిపారు శతాబ్దికాలంగా కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి హక్కుల కోసం మెరుగైన జీవన ప్రమాణాల కోసం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పోరాటం చేస్తుందన్నారు పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగాల్లో కార్మికులపై పని విధానం పెరిగి పదేపదే జబ్బుల పాడిన పడుతున్నారని మీరు ఆరోగ్య రక్షణకై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎపిఆర్‌జెసిలో మెరిసిన మైదుకూరు ఆణిముత్యం

**మైదుకూరు జూన్ 8, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్ష 2023 ఫలితాలలో మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని గుంటూరు కొట్టాలు గ్రామానికి చెందిన పేద రైతు బైసాని నరసింహా రెడ్డి కుమార్తే భవ్యశ్రీ కి 150 మార్కులకు గాను 124 మార్కులు సాధించి స్టేట్105వ ర్యాంకును సాధించింది.ఈ రైతు బిడ్డ మైదుకూరు స్వామి వివేకానంద కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకోని మంచి ప్రతిభ కనపరిచారు.. రెసిడెన్షియల్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన భవ్యశ్రీని వీరి తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందిస్తున్నారు..

## కోడిగుడ్డు టిడిపిదే... ఆమ్లేట్ టిడిపికే

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరులో నిర్వహించిన యువగలం పాదయాత్రలో నారా లోకేష్ పై గుడ్డు విసిరింది టిడిపి అభిమానులు కాగా లోకేష్ వైసీపీ పై దుష్ప్రచారం చేయడం తగదని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు గురువారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ యువగలం లోకేష్ తో సెల్ఫీలు తీసుకోవాలన్న టిడిపి అభిమాని అయిన పెన్నా నగర్ కు చెందిన బాబుకు అవకాశం దక్కకపోవడంతో ఆగ్రహానికి గురైన అతను లోకేష్‌పై కోడిగుడ్డు విసిరినట్లు పోలీసు విచారణలో వెల్లడైందని తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ శాఖ కూడా మీడియా సమావేశంలో వ్యక్తపరిచారని పేర్కొన్నారు. కోడిగుడ్డు విసిరిన బాబుకు మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు పుట్ట మహేష్ కారు డ్రైవర్ వినయ్ సొంత బావ అవుతారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ఆయన మీడియా కు ప్రదర్శించారు. కోడిగుడ్డు టిడిపిదే ఆమ్లెట్ వేసింది టిడిపి అభిమానులకే అని ఎద్దేవా చేశారు. ఇకనైనా నిజాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి పిట్టా బాలాజీ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## జోరుగా వాహనాల తనిఖీ

**వీరబల్లి జూన్ 8, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద స్థానిక ఎస్సై చంద్ర మోహన్ గురువారం సాయంకాలం జోరుగా వాహనాల తనిఖీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాలు ఆపి వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వాహన దారులతో మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్సు తప్పని సరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. నలుగురు ఉన్న ప్రదేశాలలో ఆరుబయట ప్రాంతాలలో పొగ త్రాగడం కానీ మద్యం సేవిం చడం కానీ జరిగితే క్షమించరాని చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న వరద

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

**ప్రొద్దుటూరు జూన్ 8, ప్రభాతవార్త**

తన రాజకీయ ప్రయోజనాల కోసం ఎదుటి పక్షంపై అసత్య ఆరోపణలు బురదజల్లే ప్రయత్నం చేస్తన్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను అవినీతిలో పొర్లుతున్నానని వరద చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. గతంలోనే టిడిపి నాయకుల విమర్శలకు ఆత్మ సాక్షిగా భగవంతుని సాక్షిగా చట్టం సాక్షిగా సమాధానమిచ్చానని తెలిపారు. తాను పాల్పడుతున్నానన్న అసాంఘిక కార్యక్రమాలపై విచారణ చేపట్టాలని సిబిఐ దర్యాప్తు సంస్థను కోరిన సంగతి ఆయన గుర్తు చేశారు. కేవలం అధికార దాహం రాజకీయ ప్రయోజనాలే లక్ష్యం గా వరద విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇస్తున్న బియ్యం పై వరద చేసిన వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన మేరకే పోషక విలువలతో కూడిన బియ్యాన్ని ప్రజలకు సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు గత చంద్రబాబు పాలనలో సరఫరా చేసిన బియ్యానికి జగన్ పాలన లోని యానికి ఎంతో వ్యత్యాసం ఉందని తెలిపారు. జగన్ పోషక విలువలతో కూడిన బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తున్నారని టిడిపి విష ప్రచారం చేయలేదా అని ప్రశ్నించారు కానీ వాస్తవంగా పోషక విలువలు గల బియ్యం సరఫరా అవుతున్నట్లు తెలిపారు. ఇది గమనించని ప్రజలు ఇస్తున్న బియ్యాన్ని వండుకోకుండా అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రజలను చైతన్యవంతులను చేస్తూ అమ్ముకునే స్థితి నుండి వండుకునే దాకా వివరించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడికి పరామర్శ

**కలికిరి, జూన్ 8, ప్రభాతవార్త:**



ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ అనారోగ్యంతో విజయవాడలోని రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందు తుండడంతో ఆయన్ను పంచా యతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు శింగం శెట్టి సుబ్బరామయ్య, నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి పూజలు చేసి స్వామి వారి కృపా కటాక్షంతో త్వరగా కోలుకోవాలని ప్రసాదం అందజేశారు. పరామర్శించిన వారిలో పంచా యతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్, శింగంశెట్టి దయాకర్ బాబు, సురేష్ తదితరులు ఉన్నారు.

## 14న వారాహి యాత్రకు తరలిరండి

### గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి

**మైదుకూరు జూన్8, ప్రభాతవార్త**



14వ తేదీన అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధి నుండి ప్రారంభమయ్యే వారాహి యాత్రకు మైదుకూరు నియోజకవర్గం నుండి జన సేన సైనికులు భారీగా తరలిరావాలని శిలుంగారి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. గురువారం పోరుమామిళ్ల రోడ్డులోని అంకాలమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జూన్ 14వ తేదీన అన్నవరం నుండి ప్రజల బాగోగులను స్వయంగా అడిగి తెలిసుకొనే కార్యక్రమమే ఈ వారాహి అని అన్నారు. ఈ యాత్రలో మైదుకూరు నియోజకవర్గం నుండి ప్రతి జనసేన సైనికుడు పాల్గొంటారని తెలిపారు. అనంతరం వారాహి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కారక్రమంలో కృష్ణమూర్తి, రామ్ గోవింద్, ముద్దం రమణ, విశ్వేశ్వరయ్య, చంద్రమౌళి, విజయ్, భరత్, దుర్గాప్రసాద్, గోగు భరత్, తేజ మొదలగు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవిరెడ్డిపై ఆరోపణలు తగదు

**కడప కార్పొరేషన్, జూన్ 8, ప్రభాతవార్త:**



కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, జెట్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజనేయులురెడ్డిపై టిడిపి నాయకుడు పుత్తా చైతన్యారెడ్డి అవగాహన లేకుండా మాట్లాడటం సంజసం కాదని సాంఘీక సంక్షేమ శాక కార్పొరేషన్ చైర్మెన్ పులిసునీల్ కుమార్ అన్నారు. గత ఎన్నికల్లో రిగ్గింగ్ కు పాల్పడ్డారని, ప్రజలను బెదిరించారని వ్యాఖ్యానించడం బావ్యం కాదన్నారు. రెండు పర్యాయాలు నిజాయితీగా, ప్రజామద్దతుతో ఎమ్మెల్యేగా రవీ ంద్రనాథ్ రెడ్డి విజయం సాధిం చడం జరిగిందన్నారు. బెదిరంచినది ఎవరో, ఓటర్లను బయభ్రాతులకు గురిచేసి నది ఎవరో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసన్నారు. నిజాయితీ పరులు, ప్రజా అభిమానాన్ని చూరగొన్న వారిపై ఆరోపనలు చేయడం దగద న్నారు. గురువారం కడప వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో వారు మాట్లా డుతూ ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్ రెడ్డి పోటీ చేసే సమయాలలో మెదటి సారీ కాంగ్రేస్, రెండవసారి టిడిపి అధికారంలో ఉన్నాయని, అలాంటపుడు ఓటర్లను ప్రభావితం ఎలా చేస్తారని సూటిగా ప్రశ్నించారు. రాజకీయ అవగాహణ లేకుండా తెదేపా యువనాయకుడు చైతన్య మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. దళితుల భూములను లాక్కొన్న దెవరో, డికెటి భూములను అనుభవిస్తున్న వారెవరో కమలాపురం నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసునన్నారు. అందుకే ప్రజలు పలుమార్లు తిరస్కరించారని పెర్పొన్నారు. ప్రజా మద్దతు ఎమ్మెల్యే రవీంధ్రనాథ్ రెడ్డికి ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చంద్రహస్ రెడ్డి, వైకాపా నాయకులు శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరాయుడు, శ్రీరాములు పాల్గొన్నారు.

## పసుపుకు గిట్టుబాటు ధర కల్పించండి

### మాచునూరు సుబ్బారాయుడు

**మైదుకూరు జూన్ 8, ప్రభాతవార్త**



పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఎలాంటి షరతులు లేకుండా నేరుగా రైతుల వద్దనుండే ప్రభుత్వం కొనాలని మైదుకూరు బీజేపీ కన్వీనర్ మాచునూరు సుబ్బారాయుడు కోరారు. గురువారం నంద్యాల రోడ్డులోని మైదుకూరు మార్కెట్ యార్డ్‌లో రైతులతో కలిసి జిల్లా మార్కుఫేడ్ మేనేజర్ నరసింహరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. పసుపు పంటకు సరైనా గిట్టుబాటు ధర కల్పిస్తూ, పసుపులో సూరా శాతన్ని 1శాతం నుండి 5శాత్తానికి పెంచాలని కోరారు, రైతు పండించిన మొత్తం పంటను షరతులు లేకుండా కోనేవిధంగా చూడాలని కోరారు. పసుపు పంట మార్చి నుండి ప్రారంభ మౌతుంది కాబట్టి ప్రతి సంవత్సరం మార్చిలో పసుపు కొనే విధంగా ఏర్పాటు అయ్యేటట్లు చూడవలసినదిగా కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోమిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు రామకృష్ణ, లక్ష్మీదేవి, చంద్రశేఖర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి,లక్ష్మయ్య, సీనియర్ నాయకులు రాజ మోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి రైతులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వక కలియక..

**కడప వైద్యవిభాగం, జూన్ 8, ప్రభాతవార్త:**



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గురువారం యువగళం పాదయాత్ర సంద ర్భంగా ఆయనను 47వ డివిజన్ ఇన్‌ఛార్జి కె.జనా ర్ధన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా నారా లోకేష్‌కు పలు సమస్యల గురించి తెలపడంతో ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.

## అక్రమ కాలువ నిర్మాణాన్ని పూడ్చేందుకు అనుమతినివ్వాలి

### - రైతు పోలు బాల అంకిరెడ్డి

**కడప వైద్యవిభాగం, జూన్ 8, ప్రభాతవార్త:**



తమ పొలంలో అక్రమంగా తవ్విన కాలువ నిర్మాణాన్ని స్వయంగా తాను పూడ్చేందుకు పర్మిషన్ ఇవ్వాలని కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం రవీంద్రనగర్ గ్రామ నివాసి రైతు పోలు బాలఅంకిరెడ్డి కోరారు. ఆయన నగరంలో కడప నగరంలో పాత్రికేయులతో మాట్లాడుతూ బ్రహ్మసాగర్ ప్రాజెక్టులో ముంపు గురైన వారందరికీ పునరావాసం కల్పించుటలో భాగంగా జీవో నెంబర్ ప్రభుత్వ ఉత్తర్వు నెంబరు 324, డిసెంబరు 1 1988లోని 9 (బి) నిబంధన ప్రకారం ఒక్కొక్కరికి ఐదు ఎకరాలు కేటాయించడం జరిగింది. ఆ భూమిలో తెలుగు గంగ అధికారులు నాకు నోటీసు ఇవ్వకుండా బి.మఠం ఎమ్మార్వో తెలుగు ఈడీ బి.మఠం ఎస్సై వచ్చి అక్రమంగా దౌర్జన్యంగా నా పొలంలో కాలువలతో తవ్వారు. సుమారు మూడు ఎకరాల 80 సెంట్లు స్థలంలో రెండు కాలువలు తవ్వారు. నాకు తీవ్ర అన్యాయం జరిగింది. నా భూమి నాకు కావాలని కావునా అక్రమంగా తవ్విన కాలువలను పూడ్చేందుకు అనుమతి ఇవ్వాలని పది సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా నన్నారు. అయినా నాకు న్యాయం జరగలేదని తమకు న్యాయం జరగకపోతే నా పొలంలోనే నేను ఆత్మహత్య చేసుకుంటానని ఆయన తెలిపారు. 2వేల సంవత్సరంలో కడప కలెక్టర్ వారికి, రాజంపేట ఆర్డీవోకు, బి.మఠం ఎమ్మార్వోకు అర్జీలు పెట్టామని 10 సంవత్సరాలు అధికంగా కార్యాలయాల చుట్టూ తిరిగానని న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు తమకు న్యాయం చేయకపోతే చావే శరణ్యమని, జిల్లా కలెక్టర్ బద్వేలు ఆర్డీవో, బి.మఠం ఎమ్మార్వో తమ మరణానికి కారణమని తెలిపారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంపై అవగాహన

**తంబళ్లపల్లె, జూన్ 8, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లోని ప్రజలు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంపై అవగాహన పొందాలని ఎంపీహెచ్‌వో వెంకరమణ తెలిపారు. గురువారం తంబళ్లపల్లె కేంద్రానికి సమీపంలోని శ్రీనివాస కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా మీ ఇంటికి డాక్టర్‌తో పాటు సిబ్బంది వచ్చి వైద్య సేవలు అందిస్తారని ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. మై ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే తగిన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. మండలంలోని సచివాలయ సబ్ సెంటర్ల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మై ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌సీ సిమ్రాన్, ఏఎన్ఎం కతీజ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణనాయక్, అంగన్‌వాడీ శివమ్మ, వర్కర్ కృష్ణమ్మ పాల్గొన్నారు.

## తండ్రి కామ్రేడ్ శంకరయ్య జ్ఞాపకార్థం వస్తువులు వితరణ

ఓబులవారిపల్లె, జూన్ 8, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న మాజీ సర్పంచ్ మంగంపేట సీనియర్ సీపీఐ నాయకులు చౌడవరం శంకరయ్య జయంతి సందర్భంగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం జీవన జ్యోతి ఆనంద నిలయంలో ఫ్రిడ్జ్, టిఫిన్, భోజనం, స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చౌడవరం స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ కిరణ్‌కుమార్ ఆయన సోదరులు జై శంకర్, నాగేంద్రబాబు, కుటుంబ సభ్యుల సహకారంతో విద్యార్థులకు విద్యాసామాగ్రితో పాటు పిల్లలను ఆదుకునే విధంగా మా సంస్థ ముందుకు సాగుతోందన్నారు. ఆదుకోవడం వారికి సేవలు అందించడంతో ఎంతో పుణ్య కార్యక్రమని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా దాతలు ముందుకొచ్చి వృద్ధాశ్రమాల్లో ఉన్న వృద్ధులకు నిత్యావసర సరుకులు అందించి వారిని ఆదుకోవాలన్నారు. మా సంస్థ ద్వారా ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురికి ఆదర్శంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం రమణ, బీఆర్ మరియు ఛైర్మన్ సుబ్రమణ్యం, స్వామి శంకరయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి పల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, జూన్ 8ప్రభాతవార్త:



మండలంలోని సిసి పల్లె గ్రామంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఆయా పరిధిలోని పడమటి పల్లె, పెద్దపల్లె, రెడ్డివారిపల్లె, హరిజనవాడలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో ఎస్.కె. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సేవామిత్ర, సేవా రత్న, సేవా వ జ్ర పురస్కారాలను అందజేశారు. తదుపరి స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గాలివీడు మండలంలోని 4 అంగన్వాడీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నంద్యాల రవికుమార్ ఆధ్వర్యంలో లోకేష్‌కు గజమాలతో స్వాగతం..

కడప వైద్యవిభాగం, జూన్ 8, ప్రభాతవార్త:



నంద్యాల రవికుమార్ యూత్ ఆధ్వ ర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్‌కు గజమాలతో 3వ డివిజన్ చలమారెడ్డిపల్లెలో ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ కడప నియో జకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, టీడీపీ కడప టౌన్ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి సహకారంతో 3వ డివిజన్ ఇన్‌ఛార్జి నంద్యాల రవి కుమార్ నారా లోకేష్‌కు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనను గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపించారు. రవికుమార్ యూత్ ఆధ్వ ర్యంలో బాణాసంచాతో బ్యాండ్‌మేళాలతో స్వాగతం పలికారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నంద్యాల రవికుమార్‌రెడ్డి వడ్డెర కులస్థుల గురించి తన కుల బంధువులతో కలిసి నారా లోకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. 3వ డివిజన్ చలమారెడ్డిపల్లెలో రోడ్డు వెంబడి వడ్డెర కులస్థులు వడ్డెర బాంధవులు మహిళలు, పెద్ద ఎత్తున నారా లోకేష్‌కు స్వాగతం పలికారు.

## పుల్లంపేట ఎంపిడిఓగా రఘురాం

పుల్లంపేట, జూన్ 8 ప్రభాతవార్త



పుల్లంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రఘురాం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇన్‌ఛార్జిగా ఉన్న ప్రకాశం ఇఒపిఆర్‌డి కావడంతో రెగ్యులర్ ఎంపిడిఒగా రఘురాంను జిల్లా అధికారులు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం బాధ్యతలు చేపట్టడం జరిగింది.

## మాటతప్పడం.. మడమతిప్పడం ముఖ్యమంత్రి దినచర్య

వేంపల్లె, జూన్ 8, ప్రభాతవార్త :



మాట తప్పడం.. మడమ తిప్పడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దినచర్యగా మారిందని, ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ముఖ్యమంత్రి మాట తప్పాడని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధికారంలోకి వస్తూనే సీపీఎస్ రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని, వీలైనంత ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేస్తాం.. సమాన పనికి సమాన వేతనం ప్రాతిపదికన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేస్తాం అని వైకాపా మేనిఫెస్టోలో స్పష్టంగా పేర్కొన్నారన్నారు. ఇప్పుడేమో సీపీఎస్ రద్దు చేయలేం.. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించలేం అని ముఖ్యమంత్రి మాట తప్పడం దురదృష్టకరం అన్నారు. రాజధాని, పోలవరం విషయంలో ముఖ్యమంత్రి మాట తప్పారన్నారు. మాట తప్పిన నాయకుడిని ఓడించి ఇంటికి పంపించాలని గతంలో జగన్ ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. ఆయన మాట ప్రకారమే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మాట తప్పిన జగన్ రెడ్డిని ఆ పార్టీ అభ్యర్థులను ఓడించి ఇంటికి పంపాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశ్వనాథరెడ్డి, అమర్‌నాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్‌వో

బద్వేలు అర్బన్, జూన్ 08 ప్రభాతవార్త :



జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ వై.చంద్రహాస రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ప్రథమ చికిత్సా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఆర్ఎంపి ఆసుపత్రులలో ప్రైవేట్ ఆర్ఎంపి డాక్టర్లుగా బోర్డులు పెట్టుకొని ప్రథమ చికిత్స చేసే వారికి నోటీసులు జారీ చేసి వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో తమ పేర్ల ముందు డాక్టర్ అని వ్రాయకూడదని, బోర్డు నందు క్లినిక్ అని గానీ, హాస్పిటల్ అని గానీ వ్రాయకూడదని, ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే వ్రాయాలన్నారు. బెడ్లు ఉండకూడదని, అడ్మిషన్ చేసుకోకూడదని, ఇంజక్షన్స్, ఐవి ఫ్లూయిడ్స్, స్టెరాయిడ్ మందులు వాడకూడదని, ప్రసవాలు, అబార్షన్, ఆపరేషన్లు చేయకూడదని, ఆక్సిజన్, నెబులైజర్ వాడకూడదని, అత్యవసర సేవలకు అల్లోపతి మందులు వాడకుండా కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలన్నారు.నియమాలను అతిక్రమించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పలు షాపుల వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ వి.శివరామి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రామయ్య పాల్గొన్నారు.

## ఉపాధిహామి ద్వారా పండ్ల మొక్కల పెంపకం



రైల్వేకోడూరు రూరల్, జూన్ 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో ఉన్న రైతులు 14 రకాల పండ్ల మొక్కల పెంపకాన్ని జిల్లా ఉపాధిహామి పిడి మద్దిలేటి ఆదేశాల మేరకు పండ్ల మొక్కల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని రైల్వేకోడూరు ఎపిఒ కోటపాటి ఉమామహేశ్వర్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఉపాధిహామి కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 14 రకాల పండ్ల మొక్కలను పెంపకానికి అధికారులు ఆదేశాలు ఇచ్చారని తద్వారా జామ, మామిడి, టెంకాయ, డ్రాగన్ ఫ్రూట్స్, నిమ్మ, ఉసిరి, సపోట, సీతాఫలం తదితర పండ్ల మొక్కల పెంపకానికి రైతులు తమ పాస్‌బుక్కులు, జాబ్‌కార్డులు, 1బి అడంగల్ పత్రాలతో స్థానిక ఉపాది కార్యాలయంలో ఎపిఒకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్, ఉపాధిహామి పిడి ఆదేశాల మేరకు పండ్ల మొక్కల పెంపకానికి దరఖాస్తులు రైతులు చేసుకోవాలని కుటుంబానికి ఐదెకరాల్లో సాగు చేసుకోవచ్చునని ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. రైల్వేకోడూరు మండలంలో ప్రతిఒక్క భూమి ఉన్న రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలోనే సంబంధిత రైతులకు మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు ఉపాధిహామి సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన బసిరెడ్డి సిద్ధారెడ్డి

రాయచోటి, జూన్ 08ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో టిటిడి సలహా మండలి సభ్యుడు బసిరెడ్డి సిద్ధారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తికరంగా అందుతున్నాయా, పార్టీ పట్ల ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉంది వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సిపి విజయకేతనం ఎగురవేయాలని పార్టీ కార్యకర్తలు అందరూ అహర్నిశలు కృషి చేయాలని సీఎం జగన్ సిద్ధారెడ్డికి సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. టీటీడీ సలహా మండలి సభ్యునిగా ఉంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వంటనే టీటీడీ ఛైర్మెన్ వై.వి. సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం, దీంతో ఇచ్చిన పదవికి వన్నె తెచ్చారు.

## రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

### న్యాయవాదుల సమావేశంలో లోకేష్‌కు వినతి

రాజంపేట అర్బన్, జూన్ 8 ప్రభాతవార్త

పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటను తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాజంపేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ కోరారు. గురువారం యువగళం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించిన న్యాయవాదుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయకుండా జగన్ సర్కార్ అన్యాయం చేసిందన్నారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన రాజంపేటను జిల్లా కేంద్రం చేయకపోవడం దారుణమన్నారు. దీనిపై స్పందించిన నారా లోకేష్ పార్టీ అధినేత చంద్రబాబునాయుడుతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. న్యాయవాదులకు మార్కెట్ వ్యాల్యుతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నారా లోకేష్‌కు న్యాయవాదులు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో రాజంపేట బార్ అసోసియేషన్ కార్యదర్శి ఆనంద్, కోశాధికారి సురేష్‌రాజు, న్యాయవాదులు రమేష్‌నాయుడు, వెంకటస్వామి, చంద్రశేఖర్, వెంకటసుబ్బయ్య, జివిఎస్ మూర్తి, బండారు సులోచన, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి తిరుకళ్యాణ మహోత్సవం

బద్వేలు రూరల్, జూన్ 08 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అనంతరాజపురం (లక్ష్మీపాళెం) గ్రామంలో వెలసి వున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం వేకువజాము నుండే సుప్రభాత సేవ వేద పండితుల మంత్రోచ్ఛరణలతో స్వామివారికి యాగశాల ఆరాధన, ఆధిదేవతా, గరుడ, అనంత, ఆంజనేయ దేవతా మూలమంత్ర హోమం, చక్రాబ్జ మండల ఆరాధన, చక్రాబ్జ మండల హోమము, సేవాకాలం కార్యక్రమాలతో పాటు మంగళహారతి, సహస్ర దీపాలంకరణ సేవ, మహా పూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ఠ హోమం, ప్రధానవ్యాస హోమం, కలశ కుంబాభిషేకం, స్వామివారి అంకారం, సేవాకాలం, రాష్ట్ర ఆశీర్వాదం, మహా మంగళ హారతి, తిరుకళాయణ మహోత్సవ కార్యక్రమాలతో పాటు గ్రామోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ మెంటా అశోక్ కుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు, కామసముద్రం నాగవేణి, మెంటా చంద్రయ్య, యాపర్ల పెద్ద వీరయ్య, చల్లా రవణమ్మ, ఆనేగొంది లక్షుమ్మ, మజ్జారి సుబ్బ య్య, నాగయ్యగారి వెంకట సుబ్బమ్మ, చెంచాని చిన్న గురవయ్య పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

### – ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, జూన్ 08 ప్రభాతవార్త :



బద్వేలు ప్రాంత ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం సీమాంక్ హాస్పిటల్ నందు నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో రూ.5.40 లక్షలు నిధులతో మహిళా కాన్పుల ఆపరేషన్ థియేటర్, రెనోవేషన్‌ను ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. వీరికి హాస్పిటల్ సూపరింటెండెంట్ డా॥ రాంప్రసాద్,పలువురు వైద్యులు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని, నిర్లక్ష్యం వహించకుండా హాస్పిటల్‌కు వచ్చిన రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే గర్భిణీ మహిళలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ గర్భిణీ మహిళల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, కన్వీనర్ యద్దారెడ్డి, సీమాంక్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ నారాయణ, పంగా చెన్నకృష్ణారెడ్డితో పాటు పలువురు డాక్టర్లు, వైద్య సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు

వేంపల్లె, జూన్ 8, ప్రభాతవార్త :



వేంపల్లె మండలంలోని వీరన్నగట్టుపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను వైకాపా యువనేత, రాయలసీమ కాపునాడు యువజన సంఘం అధ్యక్షుడు, వేంపల్లె మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ అందించారు. తన తండ్రి కావలి విజయ్‌కుమార్ జ్ఞాపకార్థం తమ సొంత నిధులతో నగదు బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయి ఉద్యోగాలు సంపాదించి తమ గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తేవాలని కోరారు.

## చెర్లోపల్లెలో ఘనంగా గంగమ్మ జాతర

చిట్వేలి, జూన్ 8 ప్రభాతవార్త



నాగరికత ఎంతో అభివృద్ధి చెందుతున్న హిందూ సంస్కృతి సంప్రదాయాను గౌరవిస్తూ పూర్వీకుల ఆచారాలకు అర్థం పడుతూ గ్రామ సమైక్యతను చాటి చెబుతున్న గ్రామాల్లో కలిసికట్టుగా నిర్వహించే ఉత్సవాలు జాతర్లు. అట్టి గంగమ్మ జాతరను చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లె గ్రామం నందు గురువారం గ్రామస్థులంతా ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం నుంచి ప్రారంభమైన ఈ జాతర గురువారం రాత్రి వరకు కొనసాగింది. బుధవారం రాత్రి పోతులరాజు ఊరేగింపు, గటపుకుండ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం ఉదయం అమ్మవారి గుడిలో కొలువుదీరారు. జంతు బలులతో అమ్మవారికి గ్రామస్థులు మొక్కులు తీర్చుకున్నారు. మండలవ్యాప ్తంగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. బంధువులు, నాయకులు, అధికారుల రాకతో గ్రామమంతా సందడి నెలకొంది. సాయంత్రం గుడి ప్రాంగణంలో అలంకరించిన పందారపు బండ్లు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం గ్రామ ప్రతిష్టను పెంచుతుందని గ్రామ సర్పంచ్ ఓబినేని ఈశ్వరయ్య, మాజీ ఉప మండలాధ్యక్షులు ఎన్.ఆర్. కిషోర్, గ్రామ పెద్దలు అన్నారు. జాతరలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా మండల ఎస్ఐ సుభాస్‌చంద్రబోస్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు

వేంపల్లె, జూన్ 8, ప్రభాతవార్త :



మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తూ వాటికి అనుకూలంగానే మహిళలకు ప్రాధాన్యతనిస్తూ పులివెందులలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వల్లెపు ప్రసాద్‌లు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆదిత్యబిర్లా గార్మెంట్స్‌లో మహిళా టైలర్స్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 200మంది హాజరు కాగా 110మందికి ఉద్యోగ అవకాశం కల్పించారు. ఇక్కడ పనిచేసే వారికి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం సదుపాయం కలదని, ఇందులో ప్రస్తుతం జనరల్ షిఫ్టు మాత్రమే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాడా కార్యాలయం నుండి నీలకంఠారెడ్డి, వార్డు కౌన్సిలర్లు, మెప్మా, సీఎంఎం గంగులయ్య, సీవోలు నాయుడు, నాగన్న, హరిత, రామాంజనేయులు, ఆర్పీలు పాల్గొన్నారు. ఇందుకు సహకరించిన వార్డు సచివాలయ సెక్రెటరీలకు, వాలంటీర్లకు కమీషనరు నరసింహారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## యువగళం పాదయాత్రలో ప్రసాద్‌బాబు

రాయచోటి, జూన్ 08ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం కడప శివారులో టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు లోకేష్ బాబును కలిసి సంఘీభావంగా పాదయాత్రలో తన అనుచరులతో పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్, జూన్ 08 ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీపాలెంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ గాలి గోపురం, విమాన గోపురం, కలశ స్థాపన, కుంబాభిషేకం మహోత్సవాలలో భాగంగా గురువారం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, పిఆర్ అండ్ ఆర్‌బి అడ్వైజర్ పి.నాగార్జున రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరి రమణారెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వారికి దేవాదాయ శాఖ ఈవో శివయ్య, ఆలయ కమిటీ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ మెంటా అశోక్ కుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో అన్ని దేవాలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, ప్రజలందరూ స్వామివారిని దర్శించుకొని ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణ పనులపై జగన్‌సర్కార్ నిర్లక్ష్యం

### సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ధ్వజం

రాజంపేట అర్బన్, జూన్ 8 ప్రభాతవార్త



అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పట్ల జగన్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం సిపిఎం నేతలు అన్నమయ్య ప్రాజెక్టును, పులపత్తూరు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి ఒకటిన్నర సంవత్సరం కావస్తున్నా పనులు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. పులపత్తూరులో వరద బాధితులకు ఇళ్ల నిర్మాణం నాణ్యత లేకుండా జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పలు లబ్దిదారుల ఇళ్ల నిర్మాణంలో గోడలు, స్లాబు కూలిపోతున్నాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓట్ల కోసం ఇళ్లు నిర్మిస్తున్నామనే ఫోజులు కొడుతున్నారని విమర్శించారు. సామాజిక వర్గాల వారిగా కాలనీలు ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు.మందపల్లెలో రక్షణగోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఎ.రామాంజులు, జిల్లా కార్యదర్శి చిట్వేలి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాధవరంపోడు గంగజాతర



రైల్వేకోడూరు రూరల్, జూన్ 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని మాధవరంపోడు గత 10 సంవత్సరాల క్రితం గంగజాతరను నిలిపివేసిన విషయం విధితమే. ఈనేపథ్యంలో గ్రామస్థులు ఏకతాటిపై వచ్చి గురువారం గంగమ్మజాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపికి చెందిన వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, క్షత్రియ సంఘం నాయకులు ముప్పాల హేమనవర్మ, సర్పంచ్ మల్లు రాజారెడ్డి, క్రిష్ణారెడ్డి, మల్లు అనిల్‌తో పాటు మాజీ సర్పంచ్ కంచిరాజు రామరాజు, దక్షిరాజు ఆంజనేయరాజు, ఆదర్శ ఉన్నత పాఠశాల అధినేత కంచిరాజు చెంగల్‌రాజులు అత్యంత వైభవోపేతంగా గంగజాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన అతిరథ మహారథులను స్వాగత సత్కారాన్ని, గౌరవాన్ని గ్రామస్థులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు శాసనసభ్యులు వస్తున్నారన్న సందర్భంలో అనివార్య కారణాల వల్ల ఆయన హాజరు కాకపోవడం పట్ల గ్రామస్థులు ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు మలిశెట్టి మురళీధర్‌గౌడ్, సూరపురాజుపల్లె మాజీ సర్పంచ్ సుబ్బరామరాజు, ఉర్లగట్టుపోడు కృష్ణమరాజు, ఓబులవారిపల్లె మాజీ మండలాధ్యక్షుడు గంగరాజు వెంకటేశ్వర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ రోడ్డుకు...

## కంకర పరిచారు.. తారు మరిచారు

రాయచోటి టౌన్, జూన్ 8, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం నారాయణరెడ్డి పల్లె పంచాయతీలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ రోడ్డుకు కాంట్రాక్టర్ కంకర పరిచారు తారు వేయడం మరిచారు దీంతో జగనన్న కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు జగనన్న కాలనీలో 6000 లకు పైగా గృహాల నిర్మాణాలు వివిధ దశల్లో జరుగుతున్నాయి ప్రతినిత్యం జగనన్న కాలనీకి వెళ్లేందుకు వచ్చేందుకు కంకర పరిచిన కాంట్రాక్టర్ రోడ్డుకు ఇటువైపు అటువైపు ముళ్ళకంచవేశారు. ఈ రహదారి మెయిన్ రోడ్ నుంచి రెండు కిలోమీటర్లు ఉంది ప్రస్తుతం జగనన్న కాలనీ కి వెళ్లడానికి మోట కట్ల గ్రామం మీదుగా చుట్టు తిరుకొని వెళ్లడానికి ఎనిమిది కిలోమీటర్లు చుట్టు దూరం తిరుక్కొని వెళ్లాల్సి వస్తుంది జగనన్న కాలనీలకు మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశిస్తున్న కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. దాదాపు నాలుగు నెలల కిందట ఈ రహదారికి కంకర పరచి తారు వేయకపోవడం మరియు రాకపోకలు జరగకుండా ముల్లకంచ వేయడం పట్ల పలు విమర్శలకు దారితీస్తుంది జగనన్న కాలనీలకు మౌలిక వసతుల పట్ల రాయచోటి నియోజకవర్గం శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి కలెక్టర్ గిరీష పి ఎస్ చర్యలు తీసుకుని వెంటనే తారు రోడ్డు పనులు పూర్తి చేయాలని జగనన్న కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## విద్యకు నోచుకోని ఎస్టీ కాలనీ చిన్నారులు

### – అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటున్న గిరిజనులు



ఓబులవారిపల్లె, జూన్ 8, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంచాయతీలో ఉన్న రెడ్డిపల్లికట్ట యానాది కాలనీలో దాదాపు 15 మంది చిన్నారులు ఉన్నారు. ఈ గ్రామంలో విద్యకు నోచుకోక విద్యార్థులు పొలాల గట్ల వెంబడి చెట్ల కింద తన తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్తుంటే వారికి తోడుగా వెళ్తూ ఉన్నారు. దీంతో వారు విద్యకు పూర్తిగా దూరం కావడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా వారికి అందని ద్రాక్షలా మారుతున్నాయి. అంతేకాకుండా గ్రామంలో కనీస వసతులు లేక ఇక్కడ ప్రజలు దుర్భర జీవితం గడుపుతున్నారు. చుట్టూ ముళ్లపొదలు, ఆపైన విష పురుగుల సంచారంతో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా గల్లా శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులకు విద్యాసాగర్ హామీ ఇచ్చారు. చిన్న పిల్లలను చూస్తుంటే ఎంతో బాధ కలిగిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు అంగన్‌వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని పలువురు విద్యావేత్తలు కోరుతున్నారు.










